




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఫిబ్రవరి 12, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## రాజకీయాలకు అతీతంగా వర్గీకరణ

### మంద కృష్ణ మాదిగతో సీఎం రేవంత్

### సమస్యలను మంత్రివర్గ ఉపసంఘం, కమిషన్‌కు వివరించాలని సూచన



హైదరాబాద్: రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించి, మంత్రివర్గ ఉపసంఘం వేసి, న్యాయ కమిషన్ వేసి, నివేదికలను వేగంగా తీసుకుని, కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్నామన్నారు. దీంతో ఎలాంటి న్యాయపర చిక్కులు రావని సీఎం తెలిపారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మంగళవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశమయ్యారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై సీఎం చిత్తశుద్ధిని ఈ సందర్భంగా మంద కృష్ణ అభినందించారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను

(మిగతా 2వ పేజీలో)









## కుంభమేళాకు వెళ్లివస్తుండగా

# ఘోర ప్రమాదం

### ఏడుగురు మృతి, మరికొందరికి తీవ్రగాయాలు

### మధ్యప్రదేశ్‌లో రోడ్డులో నాచారం వాసుల మృతి

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఆ ఎన్నికల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోనూ ఉప ఎన్నిక జరుగుతుంది. ఆ ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓడి పోతారు. రాజయ్య ఎమ్మెల్యేగా గెలుస్తారని కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజయ్యతో పాటు పలువురు నాయకులు ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ పై విధంగా మాట్లాడారు.

## ఒక్కో శాఖలో వేల సంఖ్యలో పెండింగ్ ఫైళ్లు

- సీఎం చంద్రబాబు అసహనం
- ఇటీవలే మంత్రులకు ర్యాంకులు ఇచ్చిన చంద్రబాబు
- తాజాగా పెండింగ్ ఫైళ్లపై ఆసక్తికర వివరాలు తెలిపిన వైనం
- పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు



# అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి..

### కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయామని ప్రజలు భావిస్తున్నారు: కేటీఆర్

### ప్రజలు తిడుతున్నా సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు

### స్థానిక సంస్థల్లో ఏకగ్రీవాలకు ఖమ్మం జిల్లా మంత్రుల కుట్రలు

### మాజీ మంత్రి పువ్వాడ ఇంట్లో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతల భేటీ



హైదరాబాద్: 'కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోస పోయామని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టి ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. రుణమాఫీ విషయంలో మంత్రుల మధ్య సయోధ్య లేకపోవడంతో తెలంగాణ అధోగతి పాలైంది. ప్రజలు తిడుతున్నా సీఎం రేవంత్ రెడ్డి ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. 'తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చింది. సీఎం నియోజకవర్గంతోపాటు తెలంగాణలోని ప్రతీ పనికి సంబంధించిన కాంట్రాక్టు ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతున్నాయి. కాంట్రాక్టుల మంత్రి ఇచ్చే కమీషన్ల కోసమే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. డిప్యూటీ సీఎం 30శాతం కమీషన్లు తీసుకుని

(మిగతా 2వ పేజీలో)



## ఈవీఎంలలో డేటాను చెరిపేయొద్దు

### ఎన్నికల గుర్తుల లోడింగ్ యూనిట్‌ను తనిఖీ చేయాల్సి ఉంది

### ఈ విషయంలో 15 రోజుల్లోపు మీ స్పందన తెలపండి

### ఈసీకి సూచించిన సుప్రీంకోర్టు

# కుంభమేళాకు వెళ్లివస్తుండగా ఘోర ప్రమాదం









కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి11:కాప్రా సర్కిల్ నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన 14 మంది ప్రయాగ్రాజ్ లోని మహా కుంభమేళా లో పుణ్య స్థానం ఆచరించి తిరుగు ప్రయాణంలో మధ్యప్రదేశ్ లోని సిహోరా దగ్గర మినీ బస్సును భారీ సిమెంట్ ట్రక్కు ఢీకొంది.ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి మరో ఆరుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులు.మృతులు నవీన్,బాలకృష్ణ, సంతోష్,శశికాంత్,రవి,ఆనంద్,మల్లారెడ్డిలుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు.ప్రమాదానికి గురైన బస్సు నెం ఏపీ 29 డబ్ల్యూ 1525 గా గుర్తించారు.ప్రమాద సమయంలో మినీ బస్సులో మొత్తం 14 మంది ప్రయాణికులు ఉన్నారు.ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు.గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని,మృతి చెందిన వెంటనే పోస్ట్ మార్టం నిర్వహించి హైదరాబాద్ తరలించాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత జిల్లా కలెక్టర్ తో సంప్రదించారు.ఈ దుర్ఘటనపై వారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# ఈవీఎంలలో డేటాను చెరిపేయొద్దు

**ఎన్నికల గుర్తుల లోడింగ్ యూనిట్ను తనిఖీ చేయాల్సి ఉంది**

**ఈ విషయంలో 15 రోజుల్లోపు మీ స్పందన తెలపండి**

**ఈసీకి సూచించిన సుప్రీంకోర్టు**



న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్(ఈవీఎం)లలో పోలింగ్కు సంబంధించిన సమాచారం(డేటా), ఎన్నికల గుర్తుల లోడింగ్ యూనిట్లలో సమాచారంపై కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఎన్నికలు పూర్తయ్యాక ఓడిన అభ్యర్థి అభ్యర్థన మేరకు ఈవీఎంల వెరిఫికేషన్లో భాగంగా ఆయా ఈవీఎంలలోని డేటాను చెరిపేయడం, రీలోడ్ చేసే సంస్కృతిని మానుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనం ఈసీకి సూచించింది. సింబల్ లోడింగ్ యూనిట్(ఎస్ఎల్యూ)ను తనిఖీ చేయాల్సి ఉందని పేర్కొంది. ఈవీఎంలలో మెమొరీని, ఎస్ఎల్యూలను తనిఖీచేసేందుకు అవకాశం ఇవ్వాలని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) అనే ఎన్జీవో సంస్థ, ఓడిన అభ్యర్థి సర్వ్ మిట్టర్ వేసిన పిటిషన్ను మంగళవారం విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు పై విధంగా ఆదేశాలిచ్చింది.

**డేటాను ఎందుకు తొలగిస్తున్నారు?**

ఈసీ జారీచేసిన ఈవీఎం వెరిఫికేషన్ ప్రామాణిక నిర్వహణ విధానం(ఎస్ఓపీ) అనేది ఈవీఎం–వీవీప్యాట్ కేసులో 2024 ఏప్రిల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా లేదంటూ ఏడీఆర్ ఈ పిటిషన్ను దాఖలుచేసింది. ఈ కేసును విచారిస్తూ ధర్మాసనం " ఎన్నికలయ్యాక అభ్యర్థి వచ్చి ఈవీఎంలోని మెమొరీని, మైక్రో కంట్రోలర్లను, ఎస్ఎల్యూలను ఇంజనీర్ను పిలిపించి తనిఖీచేయించాలని కోరితే ఈసీ ఆ ఈవీఎంలలో డేటాను వెరిఫికేషన్లో భాగంగా తొలగించకూడదు. అసలు మీరెందుకు డేటాను తొలగిస్తున్నారు?. పాత డేటాను అలాగే ఉంచండి. వెరిఫికేషన్ పేరిట డేటాను చెరిపేసి మళ్లీ అదే డేటాను రీలోడ్ చేయకూడదు. రీలోడింగ్ విధానాన్ని మానేయండి. ఎన్నికలయ్యాక ఇన్నాళ్లూ డేటాను తొలగించేందుకు మీరు అవలంభించిన విధానంపై వివరణ ఇవ్వండి. ఈ విషయంలో స్పందన తెలిపేందుకు మీకు 15 రోజుల గడువు ఇస్తున్నాం. కేసు విచారణను వచ్చే నెల మూడో తేదీతో మొదలయ్యే వారంలో విచారిస్తాం" అని కేంద్ర ఎన్నికల సంఘానికి ధర్మాసనం సూచించింది. ఈవీఎంల వెరిఫికేషన్ కోసం ఒక విధానాన్ని తీసుకు రావాలంటూ గతంలో మాజీ హరియాణా మంత్రి, ఐదుసార్లు ఎమ్మెల్యే కరణ్ సింగ్ దలాల్, హరియాణా అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి లఖాన్ కుమార్ సింగ్లాలు వేసిన మరో పిటిషన్ను ధర్మాసనం కొట్టేసింది. గతంలో కరణ్ ఇలాంటి పిటిషన్ వేశారని గుర్తుచేసింది. బ్యాలెట్ పేపర్ విధానంలోకి మళ్లుదామంటూ వేసిన పిటిషన్నూ గత ఏడాది ఏప్రిల్లో కోర్టు కొట్టేసింది.

**రూ.40 వేల ఫీజును తగ్గించండి**

ఓడిన అభ్యర్థి ఒకవేళ ఈవీఎంలను తనిఖీ కోసం అభ్యర్థిస్తే అందుకోసం ఆయనపై వేసే ఫీజు భారాన్ని తగ్గించాలని కోర్టు సూచించింది. ఎన్నికల ఫలితాలొచ్చాక 45 రోజులపాటు సింబల్ లోడింగ్ యూనిట్లను, ఈవీఎంలతోపాటే స్ట్రాంగ్ రూమ్లో భద్రపరచాలి. "అభ్యర్థి వచ్చి అడిగితే ఇంజనీర్తో ఈవీఎంలను వెరిఫై చేయించాలి. ఇందుకు ఏకంగా రూ.40,000 ఖర్చు అవుతుందా?. అంత ఫీజును అభ్యర్థిపై వేస్తారా?. ఇది చాలా ఎక్కువ మొత్తం. దీనిని తగ్గించండి" అని ఈసీ తరపున హాజరైన న్యాయవాది మణీందర్ సింగ్ను ధర్మాసనం కోరింది. " ఈవీఎంల వెరిఫికేషన్ పద్ధతి అనేది కోర్టు ఆదేశాలకు అనుగుణంగా లేదు. ఈవీఎం సాఫ్ట్వేర్, హార్డ్వేర్లో ఏదైనా మతలబు ఉందో లేదో తెల్సుకునే స్వేచ్ఛ ఉండాలి" అని ఏడీఆర్ తరపు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు.

# 'స్థానిక' తేదీలపై నేడు స్పష్టత!

**బీసీ రిజర్వేషన్లూ ఖరారయ్యే అవకాశం.. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగనున్న ఉన్నతస్థాయి సమావేశం**

**డెడికేటెడ్ కమిషన్ నివేదికపై చర్చించనున్న సీఎం, మంత్రులు, అధికారులు**

**ఈ నెల 17 లోగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలకు చాన్స్.. ఎన్నికల సన్నాహాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం నిమగ్నం**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల తేదీలతో పాటు బీసీ రిజర్వేషన్ల ఖరారుపైనా బుధవారం సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఉన్నతస్థాయి సమావేశంలో స్పష్టత వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, ఆయా శాఖల అధికారులు ఈ భేటీలో పాల్గొననున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. బీసీ రిజర్వేషన్లపై ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ ఇప్పటికే నివేదికను సమర్పించిన నేపథ్యంలో, నివేదికపై చర్చించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల కోటాను ఖరారు చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని, అదే జరిగితే అయిదారు రోజుల్లోనే అంటే ఈ నెల 17 లోగానే స్థానిక ఎన్నికల షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) విడుదల చేయవచ్చని చెబుతున్నారు. అలాగే ముందుగా ఏ ఎన్నికలు జరపాలి?, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలా..?, లేక గ్రామపంచాయతీ ఎన్నికలా?.. ఏయే తేదీల్లో వీటిని నిర్వహించాలి? అనే దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**వారం తేడాతోనే రెండు ఎన్నికలు!**

ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించినా లేదా ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించినా, వారం రోజుల తేడాతోనే రెండు ఎన్నికలూ నిర్వహించేందుకు ఎస్ఈసీ సిద్ధమైంది. షెడ్యూల్ను ప్రకటించాక 21 రోజుల్లోనే ఆ ఎన్నికకు సంబంధించిన ప్రక్రియ అంతా ముగించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికలకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడానికి వీలుగా వారం రోజుల్లో సీఎస్, డీజీపీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించవచ్చని తెలిసింది. తదనుగుణంగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లేదా ప్రత్యక్షంగా ఎస్ఈసీ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాలను మండలాలు, జిల్లా పరిషత్లలో ప్రదర్శించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ కూడా మొదలైంది. పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి శిక్షణా కార్యక్రమాలు కూడా మొదలయ్యాయి. ఇవన్నీ ఈ నెల 15 కల్లా పూర్తవుతాయని, షెడ్యూల్ వెలువడిన వెంటనే సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కార్యరంగంలోకి దిగుతారని పంచాతీరాజ్, ఎస్ఈసీ అధికారులు చెబుతున్నారు.

**తొలుత ఎంపీటీసీ ఎన్నికలే..?**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ పరంగా క్షేత్రస్థాయిలో చేస్తున్న ఏర్పాట్లు, అధికారులు, సిబ్బంది పరంగా నిర్వహిస్తున్న సమీక్షలను బట్టి చూస్తే మాత్రం ముందుగా మండల, జిల్లా




పరిషత్ ఎన్నికలే జరిగే సూచనలున్నాయి. బుధవారం ఉదయం ఎంసీఆర్హెచ్ఆర్డీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లు (హైదరాబాద్ మినహా), అదనపు కలెక్టర్లు (స్థానికసంస్థలు), ఆర్డీవోలు, సీఈవోలకు పంచాయతీరాజ్ శాఖ శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులకు కమిషనరేట్ కార్యాలయం నుంచి లేఖ పంపించారు. మరోవైపు క్షేత్రస్థాయిలో ఎన్నికల సన్నద్ధతపై పంచాయతీరాజ్ శాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల కోటా ఖరారు చేయగానే.. వచ్చే 3,4 రోజుల్లోనే పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్ల స్థాయిల్లో (స్థానికంగా జీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు) జనాభాకు అనుగుణంగా ఎక్కడికక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను పీఆర్ శాఖ నిర్ణయించనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా కాకుండా…స్థానికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా ప్రకారం హెచ్చుతగ్గుల్లో ఉంటాయని అధికార వర్గాల సమాచారం.

# రాజకీయాలకు అతీతంగా వర్గీకరణ

సీఎంకు వివరించగా, వాటిని మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు కె.కేశవరావు, సీఎం సలహాదారుడు వేం నరేందర్రెడ్డి పాల్గొన్నారు.

**ఉపసంఘం చైర్మన్ ఉత్తమ్తో భేటీ**

ఎస్సీ వర్గీకరణ ఉపసంఘం చైర్మన్, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్కుమార్రెడ్డితో మందకృష్ణ మాదిగ సమావేశం అయ్యారు. సీఎం రేవంత్రెడ్డి చేసిన సూచన మేరకు ఉత్తమ్తో భేటీ అయ్యారు. మాదిగలకు 9 శాతం కాకుండా 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే వర్గీకరణలో మాదిగల్లోని కొన్ని ఉపకులాలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు.

# అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి..

పనులు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు' అని కేటీఆర్ మండిపడ్డారు.

**ప్రత్యేక కారణాలతోనే బీఆర్ఎస్కు నష్టం**

'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఖమ్మంలో అసాధారణ అభివృద్ధి జరిగినా అక్కడి ప్రత్యేక రాజకీయ సమీకరణాల వల్ల బీఆర్ఎస్కు కొంత నష్టం జరిగింది. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా వరదల సమయంలో ప్రజలకు పైసా ఉపయోగ పడలేదు. కానీ బీఆర్ఎస్ నాయకులు ఓడిపోయినా ఏడాది కాలంగా ప్రజలకు అండగా నిలుస్తున్నారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఈ ఎన్నికల్లో పోలీసులను అడ్డం పెట్టుకొని ఏకగ్రీవాల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చేస్తున్న కుట్రలను బీఆర్ఎస్ అడ్డుకుంటుంది' అని కేటీఆర్ హెచ్చరించారు. త్వరలో తాను ఖమ్మం జిల్లాలో పర్యటిస్తానని ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, జగదీశ్రెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ పుట్టిన రోజున 'వృక్షార్చన'**

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17న ప్రతీ ఒక్కరూ మూడు మొక్కల చొప్పున నాటాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 'వృక్షార్చన' పేరిట మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను కేటీఆర్ మంగళవారం విడుదల చేశారు.



# మినీ మేడారం.. భక్తజన సందోహం

**నేటి నుంచే సమ్మక్క- సారలమ్మ జాతర**

**ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ నుంచి భక్తుల రాక**


**ఏర్పాట్లు చేసిన ములుగు జిల్లా అధికార యంత్రాంగం**

వరంగల్: మినీ మేడారం (మండమెలిగె పండుగ) జాతరకు వేళయ్యింది. వనదేవతలు సమ్మక్క–సారలమ్మ పునఃదర్శనానికి సమ యం ఆసన్నమైంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. ఈ జాతర ప్రారంభానికి వారం రోజుల ముందు గుడిమెలిగె నిర్వహించారు.

**మండమెలిగె ఇలా..**

మేడారంలో నేటినుంచి 15వ తేదీ వరకు మినీ జాతర (మండమెలిగె పండుగ) జరుగనుంది. వారం రోజుల నుంచే భక్తులు తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్నారు. ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేశారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ములుగు కలెక్టర్ దివాకర్ టీఎస్ తెలిపారు. 12న (బుధవారం) మేడారం, కన్నెపల్లిలోని ఆలయాల్లో మండమెలిగె పండుగను సమ్మక్క–సారలమ్మ పూజారులు నిర్వహిస్తారు. మేడారంలో సమ్మక్క పూజారులు అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు చేసి గ్రామ పొలిమేరలోని తూర్పు, పడమరన ధ్వజస్తంభాన్ని పాతి మామిడి తోరణాలు కడతారు. రాత్రి సమ్మక్క గుడి నుంచి పూజా సామగ్రిని తీసుకొని సమ్మక్క గద్దె వద్దకు వెళ్లి పూజలు నిర్వహిస్తారు. సారలమ్మ పూజారులు కూడా కన్నెపల్లిలో అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించి రాత్రి మేడారంలోని గద్దెల ప్రాంగణానికి చేరుకొని అలుకుపూత అనంతరం పూజలు చేస్తారు. రాత్రంతా జాగారం నిర్వహిస్తారు. 13 (గురువారం)న ఉదయం సమ్మక్క- సారలమ్మ గద్దెల నుంచి పూజారులు అమ్మవారి సామగ్రిని తీసుకొని డోలు వాయిద్యాలతో సమ్మక్క గుడికి చేరుకుంటారు. తలస్నానాలు ఆచరించి గుడిలో మరోసారి పూజలు నిర్వహి స్తారు. కన్నెపల్లిలో సారలమ్మ పూజారులు కూడా సారలమ్మ గుడికి వెళ్లి పూజలు చేస్తారు.

# తెలంగాణ సరిహద్దులో ఎన్కౌంటర్..కానిస్టేబుల్ మృతి



హైదరాబాద్: తెలంగాణ సరిహద్దులో ఉన్న మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో భద్రతా బలగాలు,మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. మంగళవారం (ఫిబ్రవరి11) జరిగిన ఈ ఎదురు కాల్పుల్లో కానిస్టేబుల్ మహేష్ నాగుల్వార్ మృతి చెందారు. మహేష్ను ఘటనాస్థలం నుంచి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలిలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహేష్ మృతిచెందారు.కాగా,ఇటీవలే గడ్చిరోలి ప్రాంతానికి చెందిన పలువురు మావోయిస్టు అగ్రనేతలు సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ ముందు లొంగిపోయిన విషయం తెలిసిందే.అయినా గడ్చిరోలి ప్రాంతంలో మావోయిస్టు ప్రాబల్యం తగ్గలేదనడానికి ఈ ఎన్కౌంటరే నిదర్శనమన్న వాదన వినిస్తోంది. మరోవైపు రెండు రోజుల క్రితం ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో 30 మంది దాకా మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఎన్కౌంటర్కు సంబంధించిందిగా చెప్తున్న హెలికాప్టర్లో నుంచి తీసిన ఓ వీడియో తాజాగా వైరల్ అవుతోంది.



## కార్పొరేటర్ ను సన్మానించిన స్థానిక నాయకులు

నాచారం, ఫిబ్రవరి 11, వార్త మిర్రర్ :

మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ గా 2వ సారి ఎన్నికై నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని వార్డ్ కార్యాలయంలో కలిసి సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక నాయకులు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా కార్పొరేటర్ గా డివిజన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ పరిధిలో చాలా వరకు ఉన్నటువంటి ప్రధాన సమస్యలు పరిష్కరించడం తెలిపారు. కార్పొరేటర్ గా తొమ్మిది సంవత్సరాలు నాకు సహాయ సహకారాలు అందించిన ప్రజలకు, నాయకులకు మనస్ఫూర్తిగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి- భక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతి ఫిబ్రవరి 15 జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని చెప్పేసి అలాగే అలాగే సేవాలాల్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని చెప్పేసి, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ మహాధర్నాను ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయగలరు, భారతదేశంలో బంజారాల జనాభా 16 కోట్లు దేశంలో అన్ని రాష్ట్రాల్లో బంజారాల ఒకే భాషను మాట్లాడతారు, అది గోర్ బొలి, అట్టి గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి అధికారిక భాష గుర్తించాలని చెప్పేసి డిమాండ్ చేస్తూ, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక, రాష్ట్రాల నుండి గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి తరలి రావాల్సిందిగా పిలుపునిచ్చారు,



## శివరాత్రి విద్యాసాగర్ ని సన్మానించిన శ్రీ మార్కండేశ్వర దేవాలయ కమిటీ

సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 11:( వార్త మిర్రర్)

నారాయణపూర్ మండల కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం 26వ వార్షికోత్సవా జాతరకు దాతగా సహకారం అందించిన గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శ్రీ శివరాత్రి కవిత విద్యాసాగర్ గారిని మార్కండేశ్వర దేవాలయ కమిటీ తరపున చిరుసన్మానం చేసిన దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరేపల్లి కుచేలు,ఉపాధ్యక్షుడు చెరుపల్లి లక్ష్మయ్య, కొశాధికారి ఏలేనరసింహ, సహయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, ప్రచారకార్యదర్శి మాకం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి దోర్నాల అంజయ్య. టిఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కల్వకుర్తి మున్సిపల్ లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టర్లు:

కల్వకుర్తి ఫిబ్రవరి 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాలు,మున్సిపాలిటీలు మరియు గ్రామాలు ,పల్లెలు, తండాలలో అన్నిచోట్ల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రజలకి ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అబద్ధపు హామీలను ఎండగడుతూ గోడపత్రికలను ముద్రించి ప్రతి పల్లెల్లో, మున్సిపాలిటీలో రాత్రికి రాత్రికి అంటించడం తీవ్ర కల్లోలాన్ని సృష్టిస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు అని ప్రజల్లో చర్చ జరుగుతున్న వేళ ఈ గోడ పత్రిక ద్వారా ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మూటగటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పోస్టల్లతో మరింత అగ్ని రాజేసిందని ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి.మరోవైపు ఉప్పల వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు స్థానిక సంస్థలలో నిలబడే సర్పంచ్,ఎంపీటీసీ, డ్పిటిసి అభ్యర్థులకు ఈ గోడ పత్రికల ద్వారా కాంగ్రెస్ అబద్ధపు హామీలను ప్రజలకు తీసుకువెళ్లి స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం కోసం ఉపయోగ పడు తుందని బిఆర్ఎస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ బాలిదాన్ దివాస్ నిర్వహించిన సంస్థాన్ నారాయణపురం బీజేపీ నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 11:( వార్త మిర్రర్) నారాయణపురం మండలం కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గొల్లురి యాదగిరి సాగర్ ఆధ్వర్యంలో పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ బాలిదాన్ దివాస్ ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు దాసోజు వెంకటా చారి పాల్గొని మాట్లాడుతూ భారత రాజకీయలకు మార్గదర్శి , సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు భారతీయ జనతా పార్టీ యొక్క పూర్వ రాజకీయ వేదిక అయిన భారతీయ జనసంఘ్ పార్టీ ముఖ్య నాయకుడు దీనదయాళ్ ఉపాధ్యాయ.ఆయన 11ఫిబ్రవరి 1968 మృతిచెందిన రోజును దీనదయాళ్ ఉపాధ్యాయ బాలిదాన్ దివాస్ గా బీజేపీ శ్రేణులు నిర్వహించుకుంటారు. పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ హిందూత్వ పునరుజ్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ 1940లలో 'జాతీయ విధులు' అనే రాష్ట్ర ధర్మ అనే నెలవారీ మ్యాగ్జైన్ ప్రచురణను ప్రారంభించారు జాతీయ వాదం ప్రాధాన్యతను నాటి నుండే దేశ ప్రజలకు వివరించేవారు. బీజేపీ ముల సిద్ధాంతమైన ఏకాత్మత మానవత సిద్ధాంతం తో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి ఎదిగిందని గుర్తు చేశారు. వారి అడుగుజాడలోనే భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నారు అని అన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదం అంత్యోదయను ప్రతిబింబించేలా పెద ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి , బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథరెడ్డి,



కోగోరి శ్రవణ్ ,నీళ్ల సురేష్, బద్దం సాయికిరణ్ బద్దం రామ్, రాహుల్ ,పాలకూర సాయి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



భువనగిరి, ఫిబ్రవరి 11(వార్త మిర్రర్):

సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాదులో " కేంద్ర బడ్జెట్ - గ్రామీణ పేదలపై ప్రభావం " అనే అంశంపై నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సులో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో గ్రామీణ వ్యవసాయ కూలీలకు, రైతులకు, పేదలకు, ఉపాధి హామీ కార్మికులకు, వృత్తి దారులకు తీవ్రమైన నష్టం జరిగిందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులకు 2.5 లక్షల వేల కోట్ల రూపాయలు కేటాయించ వలిసి ఉండగా కేవలం 86 వేల కేటాయించి చేతులు దులుపుకుంటే ఎట్లాఅని ప్రశ్నించారు. గ్రామాలలో విద్య వైద్యం , ఉపాధి , సంక్షేమం లాంటి రంగాలను బలోపేతం చేయడానికి కూడా ప్రభుత్వము సరైన నిధులు కేటాయించలేదని అన్నారు. గ్రామాలు, గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందితేనే ఈ దేశం ముందుకు పోతుందని అలాంటి గ్రామాల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా నేడు హైదరాబాదులో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ్ రాఘవన్, ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ తో పాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుజి.నాగయ్య ,ఆర్.వెంకట్రాములు పాల్గొంటున్నారని నర్సింహ తెలియ జేసినారు.

## హజ్రత్ గాలిబ్ షహీద్ ఉర్సు ఉత్సవాలకు మహ్మద్ ఓబైదుల్లా కు ఆహ్వానం



హైదరాబాద్, ఫిబ్రవరి 11(వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల రాచకొండ గుట్టలలో వెలిసిన హజ్రత్ గాలిబ్ షహీద్ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 24 నుండి ప్రారంభం కానున్న సందర్భంగా తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కోత్వాల్ ను మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ మర్యాద పూర్వకంగా కలిసి ఉర్సు ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానం పలకడం జరిగింది. అనంతరం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబెదుల్లా కొత్వాల్ తో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అర్హత గల మైనార్టీ కుటుంబాలకు కార్పొరేషన్ లోన్లు మంజూరు చేసి ఆదుకోవాలని అదేవిధంగా మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు అందజేసి వారి కుటుంబాలకు ఆసరాగా నిలబడాలని, చిరు వ్యాపారస్తులకు సబ్సిడీ లోన్లు అందజేసి మైనార్టీ కుటుంబాల జీవితాలలో వెలుగులు నింపాలని అన్నారు. మహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ స్పందిస్తూ మైనార్టీల కుటుంబాలకు సబ్సిడీ లోన్లు ఉచిత కుట్టుమిషన్లు అందే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మైనార్టీ కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలి.

### ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుంది.

### బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం, ఫిబ్రవరి 11(వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి గ్రామాల్లో ఎలాంటి మార్పు జరిగిందో నేరుగా గ్రామంలో కార్యకర్తలు నాయకులను అడిగితేలుసుకున్నారు.గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా ఉండాలని సమన్వయ లోపం లేకుండా ఉండాలని వారికి సందేశమిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామాల్లో ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి బొమ్మలరామారం మండలంలో ఎక్కువ నిధులు కేటాయిచడం జరిగిందన్నారు. బొమ్మలరామారం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.మరికొద్దిరోజులల్లో బొమ్మలరామారం మండలానికి గోదావరి జలాలను అందజేస్తామని అన్నారు.

ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతాల వారిగా లబ్ధిదారులకు అందజేస్తోందని,రైతు భరోసా,రైతు భీమా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్,500కె గ్యాస్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,తో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థుల ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాళ్ళన్నారు.కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు.

## కొత్త రేషన్ కార్డులపై గందరగోళంలో ప్రజలు

### పౌరసరఫరాల శాఖ స్పష్టంగా ప్రకటన చేయాలి

### బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి..కొత్త రేషన్ కార్డుల ఆన్లైన్ దరఖాస్తులపై పౌరసరఫరాల శాఖ స్పష్టమైన ప్రకటన చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల గురించి, ప్రజా పాలన నిర్వహించి ప్రజలందరి ద్వారా దరఖాస్తులు స్వీకరించిందని అన్నారు. అట్టి దరఖాస్తులు ఏం చేశారో తెలియదు. బీసీ కుల గణన సమయంలో వివరాలడిగారు, వార్డు, గ్రామసభల సందర్భంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మరలా ఇప్పుడు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోమంటున్నారు. గతంలో చేసుకున్న దరఖాస్తులు బుట్ట దాఖలు అయినట్టేనా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలు సంక్షేమ పథకాల కోసం మీసేవ చుట్టూ పనులు కోల్పోతూ తిరుగుతున్నారు తప్ప, ఒకటి అమలు జరిగిన పరిస్థితి లేదని అన్నారు. ఆన్లైన్ ఓపెన్ కాలేదని, ఎన్నికల కోడ్ వలన ఆగిందని, మరలా తిరిగి ఓపెన్ అయిందని ప్రజలను గందరగోళ పరుస్తూ మీ సేవ దగ్గరికి, జిరాక్స్ షాపుల వెంట ప్రజలు పరుగులు తీయడం తప్ప ఒరిగిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వం గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాల ఆధారంగా అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా పాలన దరఖాస్తులు చేసుకొని వారు ఉంటే ఇప్పుడు వారి నుండి అధికారులు దరఖాస్తు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ,పౌరసరఫరాల శాఖ తరపున జిల్లా కలెక్టర్లు స్పందించి స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని ఆయన కోరారు.



## విస్తరిస్తున్న హెచ్పీఎ ఇన్ ఫ్లూఎంజా చికెన్ తినవద్దు.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు జారీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11:-( వార్త మిర్రర్) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కోళ్లకు సోకుతున్న హైలీ పాతోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూఎంజా వైరస్(హెచ్పిఎఐ) సోకుతున్న తరుణంలో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నిర్దేశిస్తు మెమో నంబర్ 493/ఏహెచ్ - 11/2025- 3 ఈ నెల 8న పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సభ్యసాచి ఘోష్ జారి చేశారు. ఇప్పటికే హెచ్పీఏఐ వ్యాధి తెలంగాణ, ఏపీలకు వ్యాపించినట్లు ప్రభుత్వం గ్రహించి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలు అన్ని ప్రభుత్వ శాఖలకు పంపించారు. దీంతో అధికారులు అప్రమత్తమై జిల్లాలోని చెక్ పోస్టులను అప్రమత్తం చేశారు. పౌల్ట్రీ ఫారం నిర్వాహకులకు, అమ్మకందర్లకు ఈ విషయంలో అవగాహన కల్పించాలని కోరారు. కోళ్ళు చనిపోతే తెలపాలని, వాటిని పూడ్చి పెట్టాలని కోరారు. పోలీసు, వైద్యారోగ్య, పశుసంవర్ధక, అటవీ శాఖల అధికారులు జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించాలని వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. కోళ్ల సరఫరా వాహనాలు జిల్లాలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో వాడకు ఒక దుకాణం ఉన్న కోళ్ల మాంసం వ్యాపారులు బెంబేలు పడుతున్నారు.



## మిర్యాలగూడలోనీ 34 అంగన్వాడి భవనాలకు మరమ్మతులు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ ఆదేశాలు

### - ఐసిడిఎస్ పిఓ మమత

మిర్యాలగూడ ఫిబ్రవరి 11:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ సమీకృత శిశు, మహిళా సంక్షేమ (ఐసిడిఎస్) అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి భవనాలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మరమ్మతు పనులు గ్రామపంచాయతీ కార్యదర్శుల అధ్వర్యంలో అత్యవసరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని మిర్యాలగూడ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత మంగళవారం విలేఖరులకు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో అంగన్వాడి భవనం పెచ్చులుడిన సంఘటనతో అప్రమత్తమై మరమ్మతులు చేయాల్సిన భవనాలను గుర్తించాలని ఆదేశించడం జరిగిందని, గుర్తించామని ఆమె తెలిపారు. మిర్యాలగూడ ప్రాజెక్టులో 34 భవనాలను గుర్తించినట్టు ఆమె తెలిపారు. వాటిలో 32 భవనాలకు చిన్నపాటి మరమ్మత్తులు, 2 భవనాలకు స్లాబు ఇనుప చువ్వలు కనిపించేలా వున్నాయని మేజర్ పనులు త్వరలో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారని ఆమె తెలిపారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు.

# రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

## కేంద్ర బడ్జెట్ శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకం

## కేంద్ర బడ్జెట్‌ను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 11కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రయోజనాలకు, శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆయన ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములుతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.బడ్జెట్‌ను పూర్తిగా సవరించి తగినటువంటి పద్ధతుల్లో నిధులు కేటాయింపులు చేసేటట్టుగా పార్లమెంట్‌లో సవరణ జరపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు.50 లక్షల 65వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ఇందులో 12 లక్షల కోట్ల రూపాయలు వడ్డీకే పోతుందన్నారు.కార్పొరేట్ సంస్థలకు,పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చేందుకు దాదాపు ఆరు నుండి ఏడు లక్షల కోట్ల రూపాయలు వారికే ధారాదత్తం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు. శ్రామిక ప్రజల కోసం నిర్దిష్టమైన ప్రతిపాదన లేదన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్లకుపైగా ఉన్న గ్రామీణ ఉపాధి కూలీల కోసం కేవలం 85వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కూలీలకు వ్యతిరేకంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయరంగానికి పదివేల కోట్లను తగ్గించారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టి రైతులను కూలీలుగా మార్చే కుట్రకు మోడి సర్కార్ పూనుకుందని విమర్శించారు. వ్యవసాయరంగాన్ని మోడి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టివేస్తుందన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు. కార్మికులు, రైతులు, శ్రామికవర్గాలకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందన్నారు. దేశవ్యాప్తంగా 16శాతం ఉన్న దళితులు, అణగారిన వర్గాల వారికి కేవలం ఐదుశాతం నిధులు కేటాయించలేదన్నారు. ఏడుశాతం ఉన్న గిరిజనులకు కేవలం రెండు శాతం నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. దేశంలో 50శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవన్నారు. నల్ల చట్టాలకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. దేశంలో 14 నుండి 15 శాతం ఉన్న మైనార్టీల జనాభా సంక్షేమానికి కేవలం మూడున్నర వేల కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని తెలిపారు. రైతులకు ఇస్తున్న ఎరువుల సబ్సిడీని గతం కంటే 11 వేల కోట్లను తగ్గించిందన్నారు. రాష్ట్రంలో పదివేల చిన్నచిన్న పరిశ్రమలు మూతపడి ఉన్నాయన్నారు. వాటికి నిధులు కేటాయించి, కార్మికులకు పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ బడ్జెట్‌లో దేశంలో ఉండే 40శాతం సంపద ఒక్క శాతం ఉన్న ధనిక వర్గాలు, కార్పొరేట్ చేతుల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఉండి రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ నుండి నిధులు తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌లు ఎక్కడా ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్ గురించి ప్రస్తావించని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. బీజేపీ ఎంపీలు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రయోజనాలకు రాష్ట్రానికి నిధులు తేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ఎంపీలను వెంటపడి తరిమికొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు జరపడం లేదని విమర్శించారు. రైతు రుణమాఫీకి పదివేల కోట్లు ఇప్పటికీ కేటాయించలేదన్నారు. రైతు భరోసాకు సంబంధించి అరకొర నిధులు ఇస్తున్నారని తెలిపారు. కూలీలకు భరోసా ఇవ్వడం లేదన్నారు. దళితులకు 12 లక్షల దళిత బంధు ఊసే ఎత్తడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనకు తగిన విధంగా ఏమీ లేవన్నారు. రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని డిమాండ్‌చేశారు. పేదలకు ఉపయోగపడే విధంగా ఈ రాష్ట్ర బడ్జెట్ ఉండాలని డిమాండ్‌చేశారు. విద్య, వైద్యానికి తగిన విధంగా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని డిమాండ్‌చేశారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు నిరసనలు ఎలా చేస్తున్నారో ఇదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణనపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన లెక్కలు ప్రకటించినప్పటికీ వాటిల్లో 22 లక్షల బీసీ జనాభా తగ్గించి చూపించారని, ఆధిపత్య కులాలకు సంబంధించి జనాభా గతం కంటే పెరిగినట్టుగా చూపించారని, దీని వల్ల రిజర్వేషన్ల సమస్య తగ్గుతుందన్నారు. ఇతరుల సౌకర్యాల విషయాలు తగ్గుతాయని ఆందోళనలు జరుగుతున్నాయని తెలిపారు. 42శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుకు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారని పేర్కొన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలుచేయడానికి శాసనసభలో మొదటగా బిల్లు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. చిలుకూరు దేవాలయంలో కొన్ని మతోన్మాద సంస్థలు రామరాజ్యం పేరు ద్వారా ఆ పూజారిపై దాడి చేసి అవమానించి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన జరిగిందని తెలిపారు. రంగరాజన్ ఒక ఉన్నతమైన విద్యను అభ్యసించినటువంటి లౌకిక భావాలు కలిగిన పూజారి అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగా వ్యవహరించిన పూజారి అని తెలిపారు. దళితులు దేవాలయానికి ప్రవేశానికి ప్రయత్నం చేసిన వ్యక్తి అని చెప్పారు. అతని తండ్రి దళితున్ని భుజాలపైన ఎత్తుకొని దేవాలయాల ప్రవేశానికి తీసుకువెళ్లిన వ్యక్తి అన్నారు. కొంత మంది మతోన్మాద సంస్థలు దేవాలయాల సంపదను కొల్లగొట్టడానికి రామరాజ్యం పేరుతో అక్కడ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడిన ఘటన జరిగిందని తెలిపారు. సీపీఐ(ఎం) బృందం అక్కడికి వెళ్లి, అతనిని పరామర్శించి మద్ధతు తెలిపామన్నారు. రాముడు, రామరాజ్యం పేరు మీద జరిగిన ఇలాంటి దౌర్జన్యాలు, దాడులకు ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ పేదలకు పూర్తిగా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. మోడి అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ఈ బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉద్యోగాల ప్రస్తావనే చేయలేదన్నారు. అమెరికాలోని ట్రంప్ పాలనలో ఆ దేశంలోని భారతీయులకు అవమానాలు, అన్యాయాలు జరుగుతుంటే పార్లమెంట్‌లో ప్రధాని మోడి ఒక్క మాటా మాట్లాడకపోవడం విచారకరమన్నారు. మతోన్మాద కార్యక్రమాలకు మోడి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, పైళ్ల ఆశయ్య ఉన్నారు.

# మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

## రాయికల్ తహసీల్దార్ ఎండి. అబ్దుల్ ఖయ్యూమ్




వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్), ఫిబ్రవరి 11 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర నాగలయంలో మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు మహాశివరాత్రి జాతర ఉత్సవాల గురించి అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయ సమావేశం రాయికల్ మండలం తహాశీల్దార్ ఎండి అబ్దుల్ ఖయ్యూం అధ్యక్షతన జరిగినది .ఇట్టి సమావేశంలో జాతరలో తీసుకోవాల్సిన ముందస్తు ఏర్పాట్లు అన్ని శాఖల వారి సమన్వయంతో నిర్ణయం తీసుకోనైనది. ఇట్టి సమావేశంలో రాయికల్ మండలం తహసిల్దార్ ఎండి అబ్దుల్ ఖయ్యూం, ఎంపీఓ సుష్మ ,మెడికల్ డిపార్ట్మెంట్ సతీష్, ఎస్సై సిహెచ్. సుధీర్ రావు, డి వై టి గణేష్, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎం.విక్రమ్, విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్.రాజేశం, ఫైర్ శాఖ, రవాణా శాఖ, ఆలయ అర్చకులు రాజేశ్వర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు దనవేణి రాము, సభ్యులు రాజిరెడ్డి, నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచులు బత్తిని రాజేశం, బెక్కం తిరుపతి, మన్నెగుండ్ల వెంకమ్మ నరసయ్య, అంజయ్య, ధన కంటి ప్రవీణ్, కాశిరెడ్డి, రాజిరెడ్డి, గ్రామాల పెద్దలు, పంచాయతీ సెక్రటరీలు, భక్తులు పలు దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించాలి

## -జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి బి.నారాయణ






వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 11వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్-711 ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ -2025 ను మంగళవారం రోజున ఆయన జగిత్యాల లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులకు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెంచేలా, పరీక్షల పట్ల భయం పోగొట్టేలా ప్రేరణ తరగతులు నిర్వహించి, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతిరోజు స్టడీ అవర్స్, టెస్టులు పెట్టాలని, విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.నర్సయ్య, ప్రధాన కార్యదర్శి డా.పి.తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నంచర్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి ఏం. విజేందర్ రావు, సిహెచ్ నర్సయ్య, రాజేంద్రప్రసాద్, ప్రమోద్ కుమార్, రామ్ ప్రసాద్, తిరుపతి, రాజమౌళి,సుదర్శన్ పాల్గొన్నారు.

# ప్రొపెసర్ సభితా రాణి ని ఘనంగా సన్మానించిన పార్ట్ టైమ్ అధ్యాపకులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 11.. ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ వృక్షం శాస్త్రం విభాగ అధిపతిగా ప్రొ. సభితా రాణి ఎన్నికైన శుభ సందర్భంగా పార్ట్ టైమ్ అధ్యాపకులు డా. సుమన్ కుమార్,డా. రఘు, డా.మంజుల, పరమేష్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియచేసి బొకే, షాలువాల తో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వృక్షం శాస్త్ర విభాగ అధిపతిగా ఉన్న ప్రొపెసర్ రమాదేవి కొత్తగా ఎన్నికైన ప్రొపెసర్ సభితా రాణి కి శుభాకాంక్షలు తెలియచేసి విభాగ భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన విభాగం అధిపతి ప్రొపెసర్ సభితా రాణి మాట్లాడుతూ వృక్ష శాస్త్రం విభాగ అభివృద్ధి కోసం పరిశోదనా విద్యార్థులు,పీజీ విద్యార్థులు అకాడమీక్ లో రాణించడానికి నా వంతుగా సహకరించి ప్రోత్సహిస్థానని తెలియచేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో అసిస్టెంట్ ప్రొపెసర్ డా. కిరణ్ కుమార్, పార్ట్ టైమ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. రామగాళ్ల సుందర్, డా. శంకర్, డా. రాజేష్, డా.ఖాన్ పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ మహనీయునికి ఘన నివాళు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 11చౌటుప్పల్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ మాజీ అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త."పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ"వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు మహనీయుని సేవలను గుర్తు చేస్తూ భారతీయ జన సంగ్ కు సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి ఏకాత్మత మానవత వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అని కొనియాడారు.యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రమణ గోని శంకరయ్య గారు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, రిక్కల సుధాకర్ రెడ్డి,దాసోజు భిక్షమాచారి,ఉబ్బు బిక్షపతి,కట్ట కృష్ణ, ఉప్పు ఆంజనేయులు,దిండు భాస్కర్,వనం ధనంజయ,కడవేరు పాండు, పబ్బు వంశీ ,లగ్గోని పాండు, శ్రీధర్, ధనంజయ, సుదర్శన్, శ్రీశైలం ,సీనియర్ నాయకులు కార్యకర్తలు మిత్రులు పాల్గొనడం జరిగింది.



## మిర్యాలగూడ పట్టణ శివారులో ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించి, ఫెన్సింగ్ చేయించిన రెవెన్యూ అధికారులు

మిర్యాలగూడ ఫిబ్రవరి 11:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణ శివారులోని ప్రభుత్వ భూములకు తహసీల్దార్ ఎన్. హరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ చేశారు. మండలంలోని చింతపల్లి రెవిన్యూ గ్రామ శివారు నార్కట్ పల్లి - అద్దంకి బై పాస్ రోడ్డు సమీపంలో సర్వే నంబర్ 626లో సుమారు 4.06ఎకరాల ప్రభుత్వ భూమికి సిమెంట్ దిమ్మెలు పాతి వాటికి జిఐ బార్బ్ డ్ వైరుతో ఫెన్సింగ్ చేశారు. అదేవిధంగా సర్వే నంబర్ 1 లో 440 చదరపు గజాల భూమిపై హెచ్చరిక బోర్డు పెట్టారు. బోర్డుపై ప్రభుత్వ భూమిలోకి చొరబడితే, ఆక్రమిస్తె చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే విధంగా ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ చేసి రక్షిస్తామని తహసీల్దార్ అన్నారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, టీ. రామకృష్ణలున్నారు.

## సగరులు చైతన్యవంతులై రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి.

### ఇతరులకు ఎన్నేళ్లుగా మద్దతు తెలిపాము.! ఈసారి మనమే నిలబడదాం.

### భగీరథ ఆత్మగౌరవ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) తెలంగాణలో వెనుకబడిన జాతులలో రాజకీయంగా అనగదొక్కిన జాతులలో మన సాగర (ఉప్పర) సంఘం ఒకటి ఎన్నేళ్లు మనం ఇతరుల ను ప్రజాప్రతినిధులుగా చేయడంలో మనం ఉపయోగపడదాం.! ఇకనైనా మేల్కొందాం.! మనమే మేల్కొని రాజకీయంగా చైతన్యవంతులమై రాజకీయంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందడుగు వేద్దాం.! సగరు లు గ్రామ గ్రామా న స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమే పోటీ చేద్దాం.! మన సగర సత్తా చాటుదాం అన్నారు. రాసాల వెంకటేష్ సాగర్ గ్రామాలు అభివృద్ధి చెందడంలో సగరుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. అండర్ డ్రైనేజ్ వర్క్. సిసి రోడ్ల. గ్రామాల్లో అందమైన భవనాలు. ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ లు ప్రభుత్వ పాఠశాలల భవనాలు. రైతు భవనాలు. గ్రామాల్లోని ప్రకృతి వనాలు. వైకుంఠధామాల్లో. గ్రామానికి సంబంధించిన ప్రతి అభివృద్ధిలో సగరుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఎంతో అపార అనుభవం ఉన్న సగరులు స్థానిక సంస్థల్లో అనుభవం ఉన్న సగరులు పోటీల్లో ఉండాలని తెలిపారు. అభివృద్ధికి అర్థం సగరులు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సగర నాయకత్వం గ్రామాలకు ఉండాలని తెలిపారు. రసాల వెంకటేష్ సాగర్



## విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

### - ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 11

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 వ వార్షికోత్సవ వేడుకలు" ప్రగతి విజయయానం" అనే పేరుతో ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో అట్టహాసంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... 40 సంవత్సరాలు విద్యారంగ చరిత్రలో ఎందరో విద్యార్థులను గొప్పవారీగా కీర్తి దిద్దిన ఘనత ప్రగతికి దక్కిందని, ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, చదువుపై మక్కువను ఏర్పర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఊరు పల్లెటూరు... జానపద పాటలు... దేవుళ్ల పాట ఆహుతలను మైమరిపింపజేశాయి. అనంతరం పాఠశాల పోషకులకు విద్యార్థులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ బృందాన్ని శాలువతో సన్మానించారు. ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ , అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము, పోషకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టోల్ గేట్ పై ఆలగడప లో అఖిలపక్ష సమావేశం



మిర్యాలగూడ ఫిబ్రవరి 11:- (వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా, సూర్యాపేట జిల్లా సరిహద్దు మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామం శివారులో కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారిపై నిర్మించిన టోల్ గేట్ వద్ద టోల్ వసూలుపై ఈ నెల 12న అఖిల పక్షం సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలగడప గ్రామంలోనీ మన అందరి ఇల్లు వద్ద సమావేశం ఉంటుందని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగ, వృత్తి, ప్రజాసంఘాల, వ్యాపార, విద్యా సంస్థలు, వాహన యజమానులు, వాహన దారులు , డ్రైవర్లు సమావేశంలో పాల్గొనాలని కోరారు. 20 కిలోమీటర్ల పరిధిలోని వాహనాలకు ఉచితం, స్థానికులకు ఉద్యోగాలు, మిగిలిన రోడ్డు పనులు పూర్తి అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాలసి ఉంటుందన్నారు.



## ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ పార్టీలకు అతీతంగా వేడుకలు జరుపుకోవాలని

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ ఫిబ్రవరి 11:- (వార్త మిర్రర్) రాజకీయాలకు తావివ్వకుండా ఎన్నికల కోడ్ ను పాటిస్తూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి ఈ నెల 15న ప్రభుత్వపరంగా నిర్వహించుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన గిరిజన సంఘాల, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ప్రభుత్వ పరంగా నిర్వహించే జయంతి వేడుకలను అందరూ సమన్వయంతో జరుపుకోవాలని కోరారు. గతంలో లాగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణ నుండి ప్రదర్శనగా రాజీవ్ చౌక్, ఆర్టీసి బస్సు స్టేషన్, తెలంగాణ చౌరస్తా నుండి ప్రకాష్ నగర్ లోని సేవాలాల్ ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించి, ఎన్ఎస్పీ క్యాంపులోని సంత్ సేవాలాల్, డి.రాగ్యానాయక్ భవన్ చేరుకుని సభ నిర్వహించి అన్నప్రసాద వితరణ చేస్తామని నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కంటే మెరుగైన రీతిలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో గిరిజన నాయకులు ఎం.మన్య నాయక్, డి.స్కై ల్యాబ్ నాయక్, డి.రవితేజ, సిద్ధునాయక, నాగునాయక్, డి.లింగానాయక్, డి చిట్టిబాబునాయక్, హథీరాంనాయక్, ఎం.రవినాయక్, డి. రవినాయక్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం. దశరథనాయక్, భాష్యానాయక, తిరుపతి నాయక్, డిఎఓ శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ, మాడుగులపల్లి, వేములపల్లి దామరచర్ల, మాఢ్గులపల్లి, అడవిదేవులపల్లి మండలాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, సురేష్, పుష్పలత, జవహర్లాల్ నాయక్, శ్రీనివాస్, ఎంఈఓలు బాలాజీనాయక్, బాలునాయక్, ఆర్ఐలు టీ.రామక్రిష్ణ, శ్యాం, సత్యనారాయణలు పాల్గొన్నారు.



## కుంభమేళాకు వెళ్లివస్తుండగా ఘోర ప్రమాదం ఏడుగురు మృతి,మరికొందరికి తీవ్రగాయాలు

### - మధ్యప్రదేశ్‌లో రోడ్డులో నాచారం వాసుల మృతి



కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి11:కాప్రా సర్కిల్ నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన 14 మంది ప్రయాగ్రాజ్ లోని మహా కుంభమేళా లో పుణ్య స్థానం ఆచరించి తిరుగు ప్రయాణంలో మధ్యప్రదేశ్ లోని సిహొరా దగ్గర మినీ బస్సును భారీ సిమెంట్ ట్రక్కు ఢీకొంది.ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి మరో ఆరుగురికి తీవ్రగాయాలు అయ్యాయి.హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులు.మృతులు నవీన్,బాలకృష్ణ, సంతోష్, శశికాంత్,రవి ,ఆనంద్ ,మల్లారెడ్డిలుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు .ప్రమాదానికి గురైన బస్సు నెం ఏపీ 29 డబ్ల్యూ 1525 గా గుర్తించారు.ప్రమాద సమయంలో



మినీ బస్సులో మొత్తం 14 మంది ప్రయాణికులు ఉన్నారు.ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు.గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని,మృతి చెందిన వెంటనే పోస్ట్ మార్టం నిర్వహించి హైదరాబాద్ తరలించాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత జిల్లా కలెక్టర్ తో సంప్రదించారు.ఈ దుర్ఘటనపై వారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.



## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

దేవరకొండ ఫిబ్రవరి 11 వార్త మిర్రర్ :

దేవరకొండ మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మండలంలోని బొడ్డుపల్లి గ్రామానికి కి చెందిన దువ్వా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పడమటపల్లి గ్రామానికి చెందిన మసన శివకుమార్ లను, కోశాధికారిగా శేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ%ా% తమ మీద పెట్టిన నూతన బాధ్యతలను శక్తి వంచన లేకుండా నిర్వహిస్తామని మండలంలో పద్మశాలి సమాజం అభ్యున్నతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దేవరకొండ డివిజన్, జిల్లా పెద్దల సలహాలు సూచనలతో సంఘాన్ని మరింత పటిష్టం చేసి ముందుకు తీసుకెళ్తామన్నారు. తమ ఎన్నికకి సహకరించిన స్థానిక పద్మశాలి సంఘం నాయకులకు ,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాశీకి వెళ్తే ఇష్టమైనవి వదిలేయాలా.. పండితులు ఏం చెబుతున్నారంటే

తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 11



హిందువులు ఆధ్యాత్మిక ప్రదేశంగా భావించే ప్రదేశాలలో చివరి ప్రదేశం కాశీ పట్టణం. ప్రతి ఒక్కరు కూడా జీవితంలో ఒక్కసారి అయినా కాశీకి వెళ్ళాలని కోరుకుంటూ ఉంటారు. కాశీలోని మరణించాలని అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే వాళ్లు కూడా ఎందరో ఉంటారు. ఇలా కాశీ గురించి ఎన్నో ఆసక్తి గొలిపే అంశాలు ఉన్నాయి. అయితే కాశీకి వెళ్లిన చాలా మంది చెప్పే ఒకే ఒక విషయం మనకు ఇష్టమైన ఆహార పదార్థాన్ని ఏదైనా వదిలేయాలని, ఇలా చేస్తే అంతా మంచే జరుగుతుందని అంటూ ఉంటారు. ఈ విషయం గురించి పండితులు ఏమంటున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. కాశీకి వెళ్తే కాయో పండో వదిలేయాలి అని పెద్దలు అంటారు.

అందులో మర్మమేమిటి? అసలు శాస్త్రంలో ఎక్కడ కూడా కాశీకి వెళితే కాయ లేదా పండు వదిలేయాలని చెప్పలేదు. శాస్త్రం చెప్పిన విషయాన్ని కొందరు తెలిసీతెలియక పాటిస్తున్నారు. కాశీకి వెళ్లి గంగలో స్నానం చేసి కాయో పేక్షో గంగలో వదిలి ఆ విశ్వనాథ దర్శనం చేసుకుని ఎవరి ఇళ్లకు వాళ్లు తిరిగి వెళ్లాలి అని శాస్త్రం చెబుతోంది. అయితే ఇక్కడ కాయో పేక్ష అంటే కాయం అంటే శరీరం. ఈ శరీరం పై మమకారం విడిచి పెట్టి భగవంతుని వైపు ప్రయాణం చేయాలని అర్థం. అలాగే ఫలాపేక్ష అంటే మనం చేసే కర్మఫలం పై ఆపేక్ష విడిచి పెట్టాలని అర్థం. అంటే ఏ పని చేసినా భగవంతునికి అర్పించినట్లుగా, ప్రతి ఫలాపేక్ష లేకుండా చేయాలని, చేసిన కర్మ ఫలితంపై ఆపేక్ష పెంచుకోకూడదని అర్థం అంటే చితిలో కాలిపోయే ఈ కాయం అంటే శరీరంపై కోరికను, కర్మఫలంపై ఆశను, మమకారాన్ని పూర్తిగా వదులుకొని కేవలం నిజమైన భక్తితో ఆ ఈశ్వర చింతన కలిగి ఉండమని పెద్దలు చెబుతున్నారు. కాలక్రమేణా జన వ్యవహారంలో ఇది కాస్త కాయ లేదా పండుగా మారిపోయింది. అంతేగాని కాశీ వెళ్లి ఇష్టమైన కాయగూరలు తిండి పదార్థాలు గంగలో వదిలేస్తే మనకు వచ్చే పుణ్యం ఏమి ఉండదు. శాస్త్రం నిజంగా ఎలా చెప్తుందో అది అర్థం చేసుకుని ఆ క్షేత్ర దర్శనం చేసేటప్పుడు ఆ సాంప్రదాయం పాటిస్తే నిజమైన ఆధ్యాత్మిక చైతన్యం వస్తుంది. అంతేగాని మామిడిపండుని, వంకాయని గంగలో వదిలేస్తే వచ్చే ఉపయోగం ఏమీ ఉండదని పండితులు చెబుతున్నారు. అందుకే కాశీకి వెళితే మనకి శత్రువులైన ఈ శరీరంపై ఎక్కువ ప్రేమని, మనం చేసే కర్మల ఫలం మీద కోరికని మాత్రమే వదులుకొని ఆ విశ్వనాథ దర్శనం చేసుకుని నిజమైన ఆధ్యాత్మిక జ్ఞానం పొందడమే పరమార్థంగా భావించాలి.

## కొత్త రేషన్ కార్డులపై గందరగోళంలో ఎందుకు.

### పౌరసరఫరాల శాఖ స్పష్టంగా ప్రకటన చేయాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల ఆన్లైన్ దరఖాస్తులపై. పౌరసరఫరాల శాఖ స్పష్టమైన ప్రకటన చేయాలని.బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల గురించి, ప్రజా పాలన నిర్వహించి ప్రజలందరి ద్వారా దరఖాస్తులు స్వీకరించిందని అన్నారు. అట్టి దరఖాస్తులు ఏం చేశారో తెలియదు. బీసీ కుల గణన సమయంలో వివరాలడిగారు, వార్డు, గ్రామసభల సందర్భంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మరలా ఇప్పుడు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోమంటున్నారు. గతంలో చేసుకున్న దరఖాస్తులు బుట్ట దాఖలు అయినట్టేనా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలు సంక్షేమ పథకాల కోసం మీసేవ చుట్టూ పనులు కోల్పోతూ తిరుగుతున్నారు తప్ప, ఒకటి అమలు జరిగిన పరిస్థితి లేదని అన్నారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. ఆన్లైన్ ఓపెన్ కాలేదని, ఎన్నికల కోడ్ వలన ఆగిందని, మరలా తిరిగి ఓపెన్ అయిందని ప్రజలను గందరగోళ పరుస్తూ మీ సేవ దగ్గరికి, జిరాక్స్ షాపుల వెంట ప్రజలు పరుగులు తీయడం తప్ప ఒరిగిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వం గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాల ఆధారంగా అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రజా పాలన దరఖాస్తులు చేసుకొని వారు ఉంటే ఇప్పుడు వారి నుండి అధికారులు దరఖాస్తు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ,పౌరసరఫరాల శాఖ తరపున జిల్లా కలెక్టర్లు స్పందించి స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని ఆయన కోరారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలి

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి

దేవరకొండ ఫిబ్రవరి 11 వార్త మిర్రర్ :రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేవరకొండ స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో సిపిఐ దేవరకొండ నియోజకవర్గ అన్ని మండలాల కార్యవర్గ సభ్యుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పల్లా వెంకట్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానలలో పోటీచేసి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని కోరారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. దేవరకొండ నియోజకవర్గానికి సాగునీరు అందించే దింది ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ సర్వే బిసి కులగణనతోపాటు 30ఏండ్ల సుదీర్ఘపోరాటమైన ఎసిసి వర్గీకరణను ఆమోదిస్తూ తెలంగాణ అసెంబ్లీలో చేసిన ఆమోదాన్ని స్వాగతిస్తున్నామని, అట్టి ఆమోదాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్లో చట్టం చేసి ఈవర్గాలకు నాయ్యం చేయాల న్నారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీరు అన్యాయం చేసిందని విమర్శించారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏ ఒక్క అంశాన్ని కూడా నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలకు ఎంత మాత్రం ప్రయోజనం జరగలేదన్నారు. పార్లమెంట్లో పదేండ్ల కాలంలో సాధించిన పురోగతిలేదన్నారు. క్రమంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడులు




పెరగడం, పండిం చిన పంటలకు మద్దతు ధరలు రాకపోవడంతో తీవ్ర సంక్షోభంలోకి మెట్టబడిన తప్ప కనీసం మద్దతు ధర కల్పించలేకపోయిందన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూలి... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రైతు బంధు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు ఇచ్చే పక్రియ వెంటనే చేపట్టి అర్హులైన వారికి ఇవ్వాలన్నారు.ఈ సమావేశం ఉప్పునూతల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు తూ%శీ% బుచ్చిరెడ్డి, ఎండీ మైనోద్దీన్, దేప సుదర్శన్ రెడ్డి,పోలె వెంకటయ్య, కుంభం జయరాములు, బొమ్మ అచ్చయ్య, యాసాని పాండురంగ రెడ్డి,నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, అన్ని మండలాల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ బంజారా హ్యాండీ క్రాఫ్ట్స్ కు సర్టిఫికెట్లు అందజేత





సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ)

దేవరకొండ ఫిబ్రవరి 11 వార్త మిర్రర్ :జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నల్గొండ(డి ఆర్ డి ఏ)ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ సరస్ ఫెయిర్ 2025 మేళా లో దేవరకొండ మండలంలోని మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ సంత్ శ్రీ సేవాలాల్ బంజారా హ్యాండీ క్రాఫ్ట్స్ తరుపున 7 రోజుల పాటు నిర్వహించిన స్టాల్స్ ను ప్రతిభను కనబరిచినందుకు డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి,నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్, ఏజీఎం సత్యనారాయణ లు సర్టిఫికెట్ లను అందచేశారు.అనంతరం మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీలో మహిళలతో చేతి అల్లికలతో తయారుచేసిన బంజారా వస్తువులను డిఆర్డిఏ నాబార్డ్ ఆధ్వర్యంలో నల్గొండ జరిగిన ఎగ్జిబిషన్లో ఏడు రోజులపాటు స్టాల్స్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు.ఈ స్టాల్స్ లో బంజారా వస్తువులను కొనడానికి చాలామంది ఆసక్తి చూపారు అని ఈ స్టాల్స్ ద్వారా ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు.బంజారా హస్త కళలను గుర్తించి ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు సర్టిఫికెట్లను ఇచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది అని ఈ యొక్క స్టాల్ ఏర్పాటుకు సహకరించిన డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డికి నాబా డిడియం వినయ్ కుమార్ కు, వెలుగు యాదయ్య, సత్యవతి ఏపీఎం లకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.